ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
5
జయశంకర్ భూపాలపల్లి
గురువారం 31 జూలై 2025

వృత్తి నైపుణ్యాలను పెంచుకోవాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



భూపాలపల్లిలో ఏటీసీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లిటౌన్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): యువతలో వృత్తి నైపుణ్యాలను పెంచేందుకు ఐటీఐల్లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభిస్తున్నామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లిలోని ఐటీఐలో ఏర్పాటు చేసిన ఏటీసీ కేంద్రాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.42.64 కోట్లతో భూపాలపల్లి ఐటీఐలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో రెండేళ్ల కాల వ్యవధి గల ఆరు టెక్నాలజీ కోర్సులు ఉన్నాయని తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ కోర్సు, మిషన్ టెక్నీషియన్, మెకానికల్ ఎలక్ట్రికల్ వెహికిల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో ఐటీఐ ప్రిన్సిపాల్ జుమ్లానాయక్, కాంగ్రెస్ నాయకులు అప్పం కిషన్, శ్రీనివాస్, రవీందర్ పాల్గొన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులకు హక్కు పత్రాలను క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు.

ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

గణపురం, (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెల్పూరు గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు బుధవారం భూమి పూజ చేశారు. చెల్పూరు గ్రామానికి 92 ఇళ్లను మంజూరు అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ లోకిలాల్, ఎంపీడీవో భాస్కర్, సొసైటీ వైస్ చైర్మన్ రవి, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, సంపత్‌రావు, తిరుపతి, ప్రభాకర్, శ్రీకాంత్, కార్యదర్శి హేమంత్, హౌసింగ్ ఏఈ ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పోలీసుల తనిఖీలు

మావోయిస్టు సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో సోదాలు

వివరాలు 8వ పేజీలో..

విజ్ఞాన విస్తరణ!

- ములుగు జిల్లా గ్రంథాలయానికి మహర్దశ
- మారుమూల ప్రాంతంలో పుస్తక భాండాగారం
- పాఠకులకు అందుబాటులోకి సౌకర్యాలు
- ఉద్యోగార్థులు, విద్యార్థులు, వృద్ధులకు ప్రత్యేక ఏర్పాట్లు



ములుగు, జూలై 30 (ఆంధ్రజ్యోతి): విజ్ఞాన భాండాగారాలు గ్రంథాలయాలు. అవి పుస్తకాల ఖిల్లా. మేధస్సును పెంచుకొనే కేంద్రాలు. నగరాలు, పట్టణాలే కాదు.. ప్రతి పల్లెలోనూ వీటి ఆవశ్యత ఎంతో ఉంది. స్మార్ట్‌ఫోన్ల యుగంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ విస్తరిస్తున్న కాలంలోనూ ఈ గ్రంథాలయాలు అవసరాలు ఎంతో ఉంది. ఇక్కడ కృతిమ మేధస్సుకు తావు ఉండదు. ప్రతి పుస్తకం కూడా ఇక్కడ నిర్దిష్ట సమాచారంతో విజ్ఞానాన్ని పెంపొందిస్తుంది. దినపత్రికలు, మేగజైన్ల పాత్ర కూడా ఇక్కడ ప్రధానమైనదే. సమాచార వనరులుగా ఇవెంతో ఉపయోగపడతాయి. ఇంతటి విజ్ఞాన ఖని ములుగు జిల్లా కేంద్రంలో అధునాతన సౌకర్యాలతో పాఠకులను ఆకర్షిస్తోంది.

ములుగు గ్రంథాలయం ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడేది. పాఠకులకు మరుగుదొడ్లు, మూత్రశాలలు అందుబాటులో ఉండేవికావు. గ్రంథాలయం చుట్టూ ప్రహరీ, గేటు లేకపోవడంతో పందులు, కుక్కలు, పశువులు సంతరించేవి. కనీసం కాళ్లు, చేతులు కడుక్కునేందుకు కూడా గ్రంథాలయంలో నీళ్లు సరిగా ఉండేవి కావు. ఎదురుగానే బ్రాందీ షాపు ఉండటంతో మందు బాబులు గ్రంథాలయం ఆవరణలోకి వచ్చి మద్యం తాగి ఇక్కడే ఖాళీ సీసాలు పడేసేవారు. అలాగే ఆ ఆవరణ పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి అపరిశుభ్రంగా ఉండేది. దీంతో ఇక్కడికి వచ్చే పాఠకులు తీవ్ర ఇంబ్బందులు పడేవారు. వారు కూర్చునేందుకు కుర్చీలు, బల్లాలు సరిగా ఉండేవి కావు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈగ్రంథాలయానికి మహర్దశ సంతరించుకుందని అంటున్నారు పాఠకులు.

అందుబాటులోకి సౌకర్యాలు

ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బానోతు రవిచందర్‌ను ప్రభుత్వం నియమించింది. 2024 అక్టోబరు 23న బాధ్యతలు స్వీకరించిన ఆయన డీఎంఎఫ్‌టీ, గ్రామ పంచాయతీ, ఎన్ఆర్ఈజీఎస్ తదితర నిధులు సుమారు రూ. 50 లక్షలు వెచ్చించి గ్రంథాలయంలో అభివృద్ధి పనులు చేపట్టారు. నూతన బిల్డింగ్, ప్రహరీ, గేటు, షెడ్డు, బోరు, పైపులైన్, ఫర్నిచర్ తదితర సౌకర్యాలు కల్పించారు. నూతనంగా నిర్మించిన గ్రంథాలయం బిల్డింగ్‌కు రూ. 25 లక్షలు, గేటు, కాంపౌండ్‌వాల్‌కు రూ. 5.30 లక్షలు, మరుగుదొడ్లు, మూత్రశాలలకు రూ. 9లక్షలు, షెడ్డుకు రూ. 5లక్షలు, ఫర్నిచర్, బోరు, పైపులైన్ పనులకు రూ. 5లక్షలు ఖర్చు చేశామని చైర్మన్ రవిచందర్ అంటున్నారు

ఆకర్షిస్తున్న పాఠకులు

ములుగు జిల్లా ఆవిర్భవించక ముందు గ్రంథాలయానికి 10 నుంచి 20 మంది (మిగతా 8లో..)



గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత

మంత్రి సీతక్క చొరవతో సమస్యల పరిష్కారం

- బానోతు రవి చందర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్



నేను బాధ్యతలు చేపట్టినప్పుడు గ్రంథాలయంలో అనేక సమస్యలు తాండవించేవి. కనీసం ప్రహరీ, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు లేవు. ఈ సమస్యలను మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర దృష్టికి తీసుకెళ్లడంతో వారి సహకారంతో నిధులు మంజూరయ్యాయి. విశాలమైన భవనం, చుట్టూ ప్రహరీ, గేటు, బోరు, సౌకర్యవంతమైన ఫర్నిచర్, మరుగుదొడ్లు, టాయిలెట్స్ నిర్మించాం. 2022-23లో కేవలం రూ. 23,540తో పుస్తకాలు కొనుగోలు చేశారు. 2023-24లో రూ. 53,681తో పుస్తకాలు కొనుగోలు చేశారు. నేను బాధ్యతలు తీసుకున్నాక 2024-25లో రూ. 1,27,868 ఖర్చు చేసి పోటీ పరీక్షల అభ్యర్థులకు, విద్యార్థులకు, పాఠకులకు కావాల్సిన పుస్తకాలను అందుబాటులో ఉంచాను. రానున్న రోజుల్లో గార్డెన్‌తోపాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం.

రాష్ట్రాన్ని దోచుకున్న బీఆర్ఎస్, కాంగ్రెస్



మహబూబాబాద్ బీజేపీ జిల్లా సమావేశంలో మాట్లాడుతున్న రాంచందర్‌రావు

- బీసీల ఓట్ల రాజకీయం చేస్తున్న సీఎం రేవంత్
- తెలంగాణలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కారే
- దేశ సైనికులను అనుమానిస్తున్న కాంగ్రెస్
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

మహబూబాబాద్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు అధికారమించిన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ప్రజలను మోసం చేసి రాష్ట్రాన్ని దగా చేసి దోచుకున్నారని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ డీఎన్ఏ ఒక్కటేనని ఆరోపించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వీఆర్ఎస్ గార్డెన్స్‌లో బుధవారం బీజేపీ జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆయన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీ ఓట్ల రాజకీయాలు చేస్తున్నారని, తాము బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌కు వ్యతిరేకం కాదని, కేవలం మతపరమైన రిజర్వేషన్‌కు వ్యతిరేకమని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లో 10 శాతం ముస్లింలకు కేటాయించి రాజకీయంగా బీసీలను అణగదొక్కుతున్నారని చెప్పారు. మత రాజకీయం చేసేది కాంగ్రెస్ అని ధ్వజమెత్తారు.

రైతుబంధు కాదు.. అన్ని బందే..

రాష్ట్రంలో రైతుబంధు ఎకరాకు రూ.15 వేలు ఇస్తామన్న కాంగ్రెస్ అవేవి ఇవ్వకుండా అన్ని బంద్ చేశారని ఎన్.రాంచందర్‌రావు (మిగతా 8వ పేజీలో)

పారిశుధ్య పనులు చేపట్టాలి : డీపీవో దేవరాజ్

వెంకటాపురం, జూలై 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని కార్యదర్శులను జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి బుధవారం సమావేశం నిర్వహించారు. ప్రతి బుధ, శుక్రవారాల్లో డ్రైడే నిర్వహించాలని, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీలు, స్వయం సహాయ సంఘాల సభ్యులతో ర్యాలీ నిర్వహించాలని, పరిశుభ్రత లేని ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రోడ్లు, డ్రెయినేజీలను పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించి క్లోరినేషన్, బ్లీచింగ్ చేయించాలన్నారు. నిలువ నీటిలో ఆయిల్‌బాల్స్ వేయాలని, వర్షాకాలంలో ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా పైపులైన్ లీకేజీలకు మరమ్మతు చేయించాలని ఆదేశించారు.

అదనపు కలెక్టర్‌గా ఆర్డీవో



అదనపు కలెక్టర్‌గా పదోన్నతి పొందిన రవి

కృష్ణకాలనీ, జూలై 30 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) నెవరుగొమ్ముల రవికి పదోన్నతి లభించింది. అదనపు కలెక్టర్‌గా ఆయన నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ సెక్రటరీ లోకేష్‌కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది జనవరి 16న ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పదోన్నతుల్లో ఈ అవకాశం దక్కింది.

జూనియర్ న్యాయవాదులకు ఉపకార వేతనం ఇవ్వాలి

లాయర్స్ ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిస్వామి

కృష్ణకాలనీ, జూలై 30 (ఆంధ్రజ్యోతి): జూనియర్ న్యాయవాదులకు రూ.5 వేల ఉపకార వేతనం ఇవ్వాలని లాయర్స్ ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిస్వామి అన్నారు. భూపాలపల్లి పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లా డారు. న్యాయవాదులకు రక్షణ చట్టాలు ఏర్పడే వరకు ఉపకార వేతనాలు ఇవ్వాలన్నారు. 35 సంవత్సరాల పూర్తయిన న్యావా దులకు అడ్వొకేట్ వెల్ఫేర్ ఫండ్‌కు బార్ కౌన్సిల్ అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసచారి, న్యాయవాదులు మహేందర్, జీపీ సుధాకర్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎరువుల కొరత సృష్టిస్తే చర్యలు

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ



చిట్యాల ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

చిట్యాల, జూలై 30 (ఆంధ్రజ్యోతి): ఎరువుల కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తప్పవని భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఎరువులను పక్కదారి పట్టించే వారిని ఉపేక్షించేది లేదన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం, పశువుల ఆస్పత్రి, ఒడితల పీహెచ్‌సీని, ఎరువుల దుకాణాలను కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తుల ప్రగతిని సమీక్షించారు. రికార్డు గదిని పరిశీలించి భద్రతా ప్రమాణాలు పాటించాలని, కార్యాలయం ఆవరణలో నిల్వచేసిన ఇసుకను వేలం ద్వారా విక్రయించాలని సూచించారు. స్థానిక పశువుల ఆస్పత్రిని సందర్శించి పశువుల మందులు, వాక్సిన్ నిల్వలపై ఆరా తీశారు. వర్షాకాలం, వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. ఒడితల పీహెచ్‌సీలో స్టోర్ రూం, ల్యాబ్, ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్యసేవలపై ఆరా తీవారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని ఆగ్రోస్, ఓడీసీఎంఎస్, గ్రోమోర్ ఎరువుల దుకాణాల్లో తనిఖీ చేశారు. ఎరువుల బస్తాల క్రయ విక్రయాలు, రశీదులను పరిశీలించారు. అన్ని షాపుల్లో స్టాకు వివరాలను, ఫిర్యాదులు చేసేందుకు టోల్‌ఫ్రీ నెంబర్లను గోడపై ప్రదర్శించాలన్నారు. అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే డీలర్ లైసెన్సు రద్దుతోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట సహకార శాఖ జిల్లా అధికారి, మండల ప్రత్యేక అధికారి వాల్యానాయక్, పశుసంవర్ధక శాఖ డీడీ కుమారస్వామి, ఆర్డీవో రవి, ఏడీఏ రమేష్, ఏఎంసీ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి, పీఏసీఎస్ చైర్మన్ క్రాంతికుమార్‌రెడ్డి, ఏవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ ఇమామ్ షేక్ బాబా తదితరులు ఉన్నారు.

మేడారం భక్తులకు మెరుగైన దర్శనం

- ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు
- మాస్టర్‌ప్లాన్ ప్రకారం అభివృద్ధి పనులు
- ములుగు కలెక్టర్ దివాకర

తాడ్వాయి, జూలై 30(ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో 2026 జనవరి 28 నుంచి 31 వరకు జరిగే సమ్మక్క-సారలమ్మల మహాజాతరకు వచ్చే భక్తులకు మెరుగైన దర్శనం కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ దివాకర తెలిపారు. మేడారంలో ఆయన బుధవారం పర్యటించారు. వనదేవతల దేవస్థానం, గద్దెల పరిసరాలతోపాటు మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు, పూజారులతో కలిసి పరిశీలించారు. మేడారం మాస్టర్ ప్లాన్‌లో భాగంగా గద్దెల విస్తీర్ణం, అభివృద్ధి పనులపై రూపకల్పన నమూనాలను పూజారులుక చూపారు. ఏమైనా అభ్యంతరం ఉంటే తెలుపాలని పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావును కోరారు.గద్దెల ప్రాంగణం విస్తరణ, పగిడిద్దరాజు, గోవిందరాజుల దేవతల గద్దెలు స్థల మార్పుపై చర్చించారు. నలుగురు దేవతలను భక్తులు సులభంగా దర్శించుకునేలా ఏర్పాట్లు ఉంటాయని అన్నారు. మహాజాతర సమయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని, ఎవరికీ ఇబ్బందులు కలగకుండా మొక్కులు చెల్లించుకొనేలా అభివృద్ధి ఉంటుందన్నారు. అందుకు పూజారులు సహకరించాలని కోరారు. రెండు గద్దెల స్థలాల మార్పుపై పూజారుల అభ్యంతరాలను పూజారుల సంఘాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భక్తులు సమ్మక్క, సారలమ్మలతో పాటుగా పగిడిద్దరాజు, గోవిందరాజులను దర్శించుకునేలా మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేసినట్టు చేయడం సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయాలకు భంగం కలగకుండా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. సమ్మక్క-సారలమ్మల మహాజాతరకు జాతీయ స్థాయిలో ప్రచారం జరుగుతున్న క్రమంలో భక్తుల సంఖ్యతో పాటుగా వీఐపీ, వీవీఐపీ, ప్రొటోకాల్ భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్, దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వీరస్వామి, పంచాయతీరాజ్ ఈఈ అజయ్‌కుమార్, పూజారులు కాక సారయ్య, మునీందర్, గోవర్ధన్, కొక్కెర కృష్ణయ్య, కాక కిరణ్, దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



దేవస్థానం పరిసరాల్లో అధికారులు, పూజారులతో మాట్లాడుతున్న కలెక్టర్ దివాకర

మహాజాతరకు రాష్ట్రపతి ముర్ము

మహాజాతరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. నలుగురు దేవతలను భక్తులు సులువుగా దర్శించుకోవాలని రెండు రకాలుగా గద్దెల అభివృద్ధికి రూపకల్పన చేశారని వివరించారు. అందులో మొదటి డిజైన్ గద్దెల ప్రాంగణంలో సమ్మక్క తల్లి గద్దె వద్ద నుంచి క్యూ ద్వారా నాలుగు గద్దెలను దర్శించుకొని బయటకు వెళ్లడం ఉంటుందన్నారు. క్యూలైన్‌లు రద్దీ కాకుండా పోలీస్ భద్రత ఉంటుందని తెలిపారు. రెండో డిజైన్ నాలుగు గద్దెలు వరుస క్రమంలో వచ్చే విధంగా గోవిందరాజు, పగిడిద్దరాజు దేవతల గద్దెలను స్థల మార్పు చేయడం, ఎగ్జిట్ గేట్‌ల వద్ద ప్రాకారం, సాలారం విస్తరణ చేయడం జరుగుతుందన్నారు. కలెక్టర్ పర్యటన అనంతరం దేవాదాయ శాఖ అధికారులు పూజారులతో సమావేశమయ్యారు. మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా మేడారంలో జరిగే మార్పులపై అభిప్రాయ సేకరణ చేశారు. దీనిపై పూజారుల నుంచి పూర్తి స్థాయిలో స్పష్టత రాలేదు. రెండు మూడు రోజుల్లో తమ అభిప్రాయాన్ని తెలుపుతామని అధికారులకు పూజారులు తెలిపారు.

సింగిల్ విండో వ్యవస్థతో మెరుగైన విద్యుత్

ఎస్ఈ మల్చూర్ నాయక్

భూపాలపల్లిటౌన్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): వినియోగదారుల హెచ్‌టీ 11కేవీ, 33కేవీ ఆపై ఓల్టేజీ సర్వీసుల మంజూరు వేగవంతం చేయడానికి సింగిల్ విండో వ్యవస్థ ఎంతగానో దోహదం పడుతుందని భూపాలపల్లి సర్కిల్ విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ (ఎస్ఈ) మల్చూర్ నాయక్ తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ప్రకటన విడుదల చేశారు. హెచ్‌టీ మానిటర్ సెల్‌ను సర్కిల్ కార్యాలయం, కార్పొరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. ఇందులో భాగంగా 11కేవీ దరఖాస్తులను సర్కిల్ కార్యాలయంలో ఏడీఈ కమర్షియల్ అధికారి మానిటరింగ్ చేస్తారని తెలిపారు. అలాగే 33కేవీ ఆపై దరఖాస్తులకు ఏడీఈ కమర్షియల్ కార్పొరేట్ కార్యాలయంలో అధికారి మానిటరింగ్ చేస్తారని వివరించారు. ఈ సింగిల్ విండో కొత్త విధానం వల్ల మొదట వినియోగదారులు టీజీఎస్‌పీడీసీఎల్ పోర్టల్‌లో అవసరమైన పత్రాలతో దరఖాస్తులు (టీజీ ఐపాస్‌లో నమోదు కానివి) నమోదు చేసుకున్న తర్వాత కొత్త దరఖాస్తు నెంబర్ యూఐడీ ఉత్పన్నమవుతుందని తెలిపారు. సింగిల్ విండో వ్యవస్థ వల్ల త్వరితగతిన సర్వీసులు మంజూరు అవుతాయని పేర్కొన్నారు. ప్రతిసారి కార్యాలయాలకు రాకుండా ట్రాక్ చేసుకునే సౌకర్యం ఉందని తెలిపారు. దీని వల్ల అత్యంత పారదర్శకంగా పనులు సాగుతాయని పేర్కొన్నారు. వినియోగదారులకు దరఖాస్తుల స్థితిగతులను ఎప్పటికప్పుడు ఎస్ఎంఎస్ రూపేణా సమాచారం వస్తుందని వివరించారు.

నల్లాల నుంచి బురదనీరు

కాటారం, జూలై 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని పలు వాడలకు స్కీం పాయింట్ ద్వారా నల్లాల నుంచి బురద, మురికినీరు సరఫరా అవుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జీపీ కార్యాలయం సమీపంలో కాటారం-మంథని రోడ్డు పక్కన ఉన్న బోర్ ద్వారా వారం రోజులుగా ఇదే విధంగా వస్తున్నాయని, వాటితో వాకిలి కళ్లాపి చల్లడం తప్పా.. కనీస అవసరాలకు వాడుకునే పరిస్థితి లేదని పలువురు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మురికి, బురదనీళ్ల విషయమై అధికారులకు చెప్పిన సరిగా స్పందించడం లేదని వారు ఆరోపించారు. ఈ విషయమై ఎంపీవో వీరస్వామి, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణిని అడగగా మిషన్ భగీరథ నీటిని ప్రజలు వాడుకోవాలని, బోర్‌లో భూగర్భజలాలు అడుగంటడంతో ఇలా నీళ్లు మురికిగా వస్తున్నాయని వెల్లడించారు.



పాఠశాలలో వంట నిర్వాహకులతో మాట్లాడుతున్న కలెక్టర్

వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

● కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

● పీహెచ్‌సీ, తహసీల్ కార్యాలయం, పాఠశాల తనిఖీ

మరిపెడ, జూలై 30 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశించారు. బుధవారం ఆయన మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని పీహెచ్‌సీ, పాఠశాల, తహసీల్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. విద్యార్థులకు రుచికరమైన ఆహారం పెట్టాలన్నారు. మెనూ విస్మరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. రెవెన్యూ అధికారులు ప్రజలకు సత్వర సేవలు అందివ్వాలన్నారు. ఆయా కార్యాలయ అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

మద్యం షాపు కేటాయింపుపై తీర్మానం

మంగపేట, జూలై 30 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా మంగపేట మండలంలోని చుంచుపల్లి గ్రామ పంచాయతీ ఆవరణంలో పెసా గ్రామసభ బుధవారం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మద్యం నూతన పాలసీని అనుసరించి షాపు నిర్వహణపై ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. గ్రామంలో మద్యం షాపు అవసరమని ఏకగ్రీవ తీర్మానం జరిగింది. కార్యదర్శి కొమరం అబ్బయ్య అధ్యక్షతన జరిగిన ఈ గ్రామ సభలో పెసా జిల్లా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 620 మంది గిరిజన ఓటర్లు హాజరు కాగా అందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఎంపీవో పొదిల శ్రీనివాస్, గ్రామ ప్రత్యేక అధికారి యాకన్న, ఎక్సైజ్ ఎస్సై శ్రీకాంత, పెసా ఉపాధ్యక్షుడు నర్సింహరావు, పంచాయతీ కార్యదర్శి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డ బ్యారేజీకి కొనసాగుతున్న వరద

బ్యారేజీలోకి 2.89లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

మహదేవపూర్ రూరల్, జూలై 30(ఆంధ్రజ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీకి వరద ప్రవాహం కొనసాగుతోంది. బ్యారేజీలోకి 2.89లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా 85గేట్లను ఎత్తి, అంతే నీటిని దిగువకు పంపిస్తున్నారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 4.20 మీటర్లు ఉంది.

ఇద్దరికి రెండేళ్ల జైలు

మొగుళ్లపల్లి, జూలై 30 (ఆంధ్రజ్యోతి): ఓ మహిళను తిట్టి కొట్టిన కేసులో భూపాలపల్లి జిల్లా ఫస్ట్‌క్లాస్ జడ్జి దిలీప్‌కుమార్ నాయక్ ఇద్దరికి రెండేళ్ల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించారు. ఈ మేరకు స్థానిక ఎస్సై బి.అశోక్ బుధవారం తెలిపారు. మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన దూడపాక రాజు, దూడపాక సంగీత 2016లో అదే గ్రామానికి చెందిన ఓ మహిళను అసభ్యకరంగా తిట్టి కొట్టారు. దీంతో ఆ మహిళ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై రమేష్‌కుమార్ వారిపై కేసు నమోదు చేశారని అన్నారు. ఈ కేసులో తగిన సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించగా జిల్లా ఫస్ట్‌క్లాస్ జడ్జి దిలీప్‌కుమార్ నాయక్ కేసు విచారణ చేపట్టి సాక్ష్యాధారాలు నిరూపణ కావడంతో రాజు, సంగీతకు శిక్ష విధించారు.

'పాకాల ఏటిపై బ్రిడ్జిని నిర్మించాలి'

గార్ల, జూలై 30 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సమయంలో పాకాల ఏటిపై రాంపురం వద్ద బ్రిడ్జి నిర్మిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెర వేర్చాలని కోరుతూ.. బుధవారం గార్ల మండల పర్యటనకు వచ్చిన ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను అఖిల పక్ష నాయకులు చెక్‌డ్యాం వద్ద ఘెరావ్ చేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు రంగ ప్రవేశం చేసి నిరసనకారులను తొలగించే ప్రయత్నం చేయగా, పోలీసులకు ఉద్యమ కారులకు కొద్దిసేపు తోపులాటలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో బ్రిడ్జి వ్యయం రూ.15 కోట్లు ఉండగా, అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ఇప్పుడు ప్రస్తుత వ్యయం రూ.20 కోట్లు దాటిందని, ప్రభుత్వం మారగానే నిధులు మంజూరు కాలేదన్నారు. ఈ ఏడాది లోపు బ్రిడ్జి నిర్మాణం చేపట్టక పోతే నేను కూడా మీతో కలిసి ప్రత్యక్ష బ్రిడ్జి సాధన ఉద్యమంలో పాల్గొంటానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. అనంతరం మండలంలో అమలు జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను స్వయంగా పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు.

సంక్షేమ పథకాల వెలుగులు : ఇల్లెందు ఎమ్మెల్యే

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో పేదల కుటుంబాల్లో సంక్షేమ పథ కాల వెలుగులు నింపుతున్నాయని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండల పర్యటనలో భాగంగా స్థానిక కృష్ణతార ఫంక్షన్ హాల్‌లో 46 మందికి సీఎంఆర్ఎఫ్ 30 మందికి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఇల్లెందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, తహసీల్దార్ శారద, ఎంపీడీవో మంగమ్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, నాయకులు యాకుబ్ పాషా, బాబులాల్‌నాయక్, మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్‌లాల్‌నాయక్, మాజీ జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ లక్ష్మి, గుండా వెంకట్‌రెడ్డి, తాళ్లపల్లి కృష్ణా గౌడ్, జాటోత్ రమేష్, కోలా కుమార్‌గౌడ్, పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న అఖిలపక్షం నాయకులు

బాధ్యతలు స్వీకరించిన మార్కెట్ కమిటీ



బాధ్యతలు చేపట్టిన ఏఎంసీ పాలకవర్గ చైర్మన్, సభ్యులు

కాటారం, జూలై 30(ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి జిల్లా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) నూతన పాలకవర్గం బుధవారం కొలువుదీరింది. ప్రత్యేక పూజల అనంతరం బాధ్యతలు స్వీకరించింది. డీఎంవో కనకశేఖర్, మార్కెట్ కార్యదర్శి లా షరీఫ్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.

మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిర్మలసమ్మయ్య, వైస్ చైర్మన్ చినాల బ్రహ్మారెడ్డి, డైరెక్టర్లు రామగుండం శ్రీనివాస్, మహేష్ తిరుపతిరావు, పిల్లమారి రమేష్, ఎం.డి.ఇర్షాద్, ముల్కల్ల శ్రీనివాస్‌రెడ్డి, గోమాస సడువలి, పోత రామకృష్ణ, దాసరి సంతోష్, జాటోత్ రాజరాంనాయక్, పాగె రాజయ్యతో కూడిన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించారు. నూతన పాలకవర్గాన్ని పలువురు కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, మండల నేతలు, రైతులు, వ్యాపారులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు సుగుణ, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చీమల సందీప్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వంశవర్ధన్‌రావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీ టీసీలు, కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

● అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొ

గార్ల, జూలై 30 (ఆంధ్రజ్యోతి) : ఆపద సమయంలో ఆస్పత్రి వచ్చే రోగులకు సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పొ అన్నారు. బుధవారం గార్లలో సీహెచ్‌సీ ఆస్పత్రిని తనిఖీ చేసి, సిబ్బంది పనితీరు పరిశీలించారు. రోగులకు అందించే ఆహారం పదార్థాలను తయారు చేసే వంట గదిలో భోజనం మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఆక్సిజన్ ప్లాంట్, శవ పంచనామా గదులను ప్రారంభించి, రోగుల కనీస అవసరాలను తీర్చాలని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కార్యదర్శి అలవాల సత్యవతి, జిల్లా నాయకుడు కందునూరి శ్రీనివాస్ నాయకత్వంలో అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలి

దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రామరాజు

ఏటూరునాగారం, జూలై 30 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం వెంటనే ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రామరాజు డిమాండ్ చేశారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని బీజేపీ మండల కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు అనుమతి లభించకపోతే స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్టు 15న ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు. మంత్రి సీతక్క గతంలో ప్రతిపక్ష నాయకురాలిగా ఉన్నప్పుడు రెవెన్యూ డివిజన్ కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాసినట్లు ప్రజలను నమ్మించారన్నారు. ఏజెన్సీ ప్రాంత బడుగు బలహీన వర్గాల ఓట్లతో గెలిచి, మంత్రి అయ్యాక రెవెన్యూ డివిజన్ ఆమోదాన్ని అడుకుంటున్నారని ఆరోపించారు.

ధర్నా చేసిన వారిపై కేసు నమోదు

మహబూబాబాద్ క్రైం, జూలై 30 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి ఎదుట అనుమతి లేకుండా ఆందోళన చేసిన పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. టౌన్ ఇన్‌చార్జి సీఐ సర్వయ్య బుధవారం తెలిపిన వివరాల ప్రకారం. జూలై 27న సీరోలు మండలం కాంపల్లి బోడతండాకు చెందిన బోడ పద్మ ప్రసవం కోసం వచ్చి ఇద్దరు ఆడ శిశువులకు జన్మనిచ్చిందన్నారు. కుటుంబసభ్యుల అంగీకారంతోనే శస్త్ర చికిత్స చేసినప్పటికీ బాధితురాలు పద్మకి బీపీ ఆప్‌డౌన్ అయ్యి ఫిట్స్ వచ్చి గుండె ఆగిపోయిందని, సీపీఆర్ చేసినప్పటికీ కంట్రోల్ అవ్వక 28న మృతి చెందిందన్నారు. ఈ విషయాన్ని ఆసరాగా చేసుకొని బోడ రమేష్, మంగీలాల్, భీమానాయక్, హస్సేన్‌తో పాటు మరి కొందరు ఆస్పత్రి ఎదుట అనుమతి లేకుండా ఆందోళన చేశారని, ఇదేంటని అడిగిన ఆస్పత్రి సిబ్బందిపై దాడి చేసి గాయపర్చిడంతో పాటు వైద్యుల విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

సీజనల్ వ్యాధులను నియంత్రించాలి

అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి

కాటారం, జూలై 30(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సక్రమ పారిశుధ్య నిర్వహణతో సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని భూపాలపల్లి అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. కాటారం మండలంలోని బొప్పారం, గూడూరు గ్రామాల్లో ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీదేవితో కలిసి ఆమె బుధవారం పర్యటించారు. విష జ్వరంతో బాధపడుతున్న వారిని ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని ధైర్యం తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడుతూ వానాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని, దోమల నివారణకు మందును పిచికారీ చేయించాలని వైద్యశాఖ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వీరస్వామి, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మౌనిక, ఎపిడమిక్ టీం సభ్యులు రమేష్ కుమార్, పరమేశ్వర్, రాజు, గోపి, సతీష్, సీహెచ్‌వో నిర్మల, హెచ్ఎస్ పద్మావతి, హెల్త్ అసిస్టెంట్లు సుజాత, పద్మ, శ్యామల, పంచాయతీ కార్యదర్శులు దేవేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.



అధికారులు, ప్రజలతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్

వైద్య శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్

తాడ్వాయి, జూలై 30(ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో వైద్య శిబిరాన్ని కలెక్టర్ దివాకర బుధవారం సందర్శించారు. రోగుల నమోదు వివరాలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. విష జ్వరాలు ప్రబలకుండా చూడాలన్నారు. గ్రామాల్లో ఇంటింటా ఫీవర్ సర్వే చేయాలని, దోమల లార్వా అభివృద్ధి చెందకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆయన వెంట ఎంసీహెచ్ టీం మెంబర్ డాక్టర్ కీర్తి, స్టాఫ్‌నర్స్ మమత, సూపర్‌వైజర్ సరస్వతి, సిబ్బంది రాజ్యలక్ష్మి, తిరుపతయ్య, ఆశా కార్యకర్తలు ఉన్నారు.



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ దివాకర



మంగపేటలోని తెలంగాణ సెంటర్‌లో విద్యార్థుల మానవహారం

పొగాకు అనర్థాలపై అవగాహన

మంగపేట, జూలై 30 (ఆంధ్రజ్యోతి): పొగాకు వల్ల కలిగే అనర్థాలపై ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంతో పాటు కమలాపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలల విద్యార్థులు బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకొని పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించి మానవహారం నిర్మించారు. కమలాపురంలో స్కూల్ కాంప్లెక్ హెచ్‌ఎం గడ్డి శ్రీనివాస్, ఆధ్వర్యంలోఈ కార్యక్రమాలు జరిగాయి. మంగపేట ఎంఈవో పి. మేనక, ఉపాధ్యాయులు ప్రసాద్, సునీత, రాజేశ్వర్‌రావు, వేణుమాధవరెడ్డి, మౌలాలి, రమేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రేత అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ నరేష్‌కుమార్

కృష్ణకాలనీ, జూలై 30 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి కూరగాయల మార్కెట్ వద్ద గంజాయిని విక్రయిస్తున్న యువకుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ నరేష్ కుమార్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూపాలపల్లి మండలంలోని అనపర్తి రాజేష్ అనే యువకుడు బస్టాండ్ సమీపంలోని కూరగాయాల మార్కెట్ వద్ద అనుమానాస్పదంగా కనిపించగా అదుపులోకి తీసుకున్నామన్నారు. అతడి వద్ద 1 కిలో 300 గ్రాముల గంజాయి లభ్యమైందన్నారు. సమావేశంలో ఎస్సైలు సాంబమూర్తి, రమేష్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతి

కృష్ణకాలనీ, జూలై 30 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 2 ఇన్‌క్లైన్ ఎండీ క్వార్టర్స్ సమీపంలో రోడ్డు పక్కన గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యమైంది. చుట్టు పక్కల వారు బుధవారం గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు మునిసిపల్ సిబ్బంది సహాయంతో మృతదేహాన్ని వంద పడకల ఆస్పత్రిలోని మార్చురీకి తరలించినట్లు తెలిసింది. ఆ మహిళా యాచకురాలని, రోడ్డు పక్కన చెట్టు కిందే ఉండేదని స్థానికులు తెలిపారు. ఆమె పూర్తి వివరాలు తెలియరాలేదు.

ఆటో... స్కూటీ ఒకటే నెంబరు

● ఆటో డ్రైవర్‌కు ట్రాఫిక్ జరిమానా సందేశం

కేసముద్రం, జూలై 30 (ఆంధ్రజ్యోతి): కేసముద్రంలో ఆటో డ్రైవర్ సయ్యద్ ఇస్మాయిల్‌కు ట్రాఫిక్ ఛలాన్ రూ.200లు విధించినట్లు సెల్‌కు మెసేజ్ వచ్చింది. మునిసిపాలిటీ పరిధిలోని కిష్టాపురానికి చెందిన ఇస్మాయిల్ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తన ఆటో కేసముద్రంలోనే ఉండగా ఖమ్మం కస్బా బజారులో ఈనెల 28న రాంగ్ పార్కింగ్ కింద ట్రాఫిక్ ఛలాన్ విధించినట్లు సందేశం రావడంతో ఖంగు తిన్నాడు. ఆన్‌లైన్‌లో పరిశీలించగా తన ఆటో నెంబరుతో ఖమ్మంలో ఒక స్కూటీ ఉన్నట్లుగా గుర్తించాడు. దీంతో సదరు స్కూటీ యజమానిపై చర్యలు తీసుకొని, తన ఛలాన్‌ను రద్దు చేయాలని బుధవారం ఇస్మాయిల్ కోరారు.



కేసముద్రంలో తన ఆటోను చూపుతున్న ఇస్మాయిల్



ఖమ్మంలో ఆటో నెంబరుతో ఉన్న స్కూటీ

వరంగల్ మార్కెట్ ధరలు

(రూ. వేలల్లో)

పంట	క్వింటా గరిష్ఠం	క్వింటా కనిష్ఠం
మక్కలు	2151	1521
పల్లికాయ (సూక)	3800	3450
పల్లికాయ (పచ్చిది)	6020	1575
కందులు	5633	3022
పెసళ్లు	7052	3022
పత్తి	7660	5300
పసుపు (కాడి)	11029	9534
పసుపు (గోల)	11109	8700
తేజ మిర్చి	12000	8500
తేజ ఏసీ	13300	11500
వండర్‌హాట్	10500	6000
వండర్‌హాట్ ఏసీ	15000	11500
యూఎస్341ఏసీ	13200	7000
దీపిక	9000	8000
సింగిల్‌పట్టి ఏసీ	-	-
తాలు మిర్చి	5000	3000

- వరంగల్ వ్యవసాయం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం

బయ్యారం, జూలై 30 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పర్యటనలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి మహబూబాబాద్‌కు వస్తున్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుకు బయ్యారం మండలంలో స్థానిక బీజేపీ నేతలు ఘన స్వాగతం పలికారు. బయ్యారం, గార్ల మండలాల కూడలి సత్యనారాయణపురం క్రాస్ రోడ్డుకు వందలాదిగా చేరుకున్న నాయకులు, కార్యకర్తలు భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేస్తూ శాలువా కప్పి పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు.

● కండువా కప్పకపోవడంపై అసంతృప్తి..!

పలువురు బీజేపీలో చేరేలా స్థానిక నాయకత్వం ఏర్పాట్లు చేసినప్పటికీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించకుండా వెళ్లిపోవడంపై నాయకులు, కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. అనంతరం బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావు నేతృత్వంలో మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ పలువురిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించాడు. కార్యక్రమంలో శ్రీనివాస్, రాంమూర్తి, బుజ్జి రమారావు, మంగమ్మ, క్రాంతి, విజయ పాల్గొన్నారు.

వీరభద్రుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు

కురవి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు బుధవారం భద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రకాళి, వీరభద్రస్వామి ఆలయాల్లో పూజలు జరిపి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆశీర్వచనం పూజను నిర్వహించారు. అనంతరం గుడిపక్కన రహదారిపై ఛాయ్ తాగుతూ.. కార్యకర్తలతో ముచ్చటించారు. అనంతరం వీరభద్రస్వామి దేవాలయ రాజగోపురం ఎదురుగా భారీ ప్రొక్లెయిన్‌తో ఏర్పాటు చేసిన గజమాలను రాంచందర్‌రావు మెడలో వేసారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, అజ్మీర సీతారాంనాయక్, మార్తినేని ధర్మారావు, యాప సీతయ్య, ఎడ్ల అశోక్‌రెడ్డి, వల్లభు వెంకటేశ్వర్లు, గుగులోతు దేవికశంకర్, అల్లం నాగరాజు, కిషన్‌నాయక్, కొంతం పెంటయ్య, ఎస్వీఎన్.రాజు, కోడి రామకృష్ణ, కొంతం వెంకటేష్ పాల్గొన్నారు.



వీరభద్రస్వామిని దర్శించుకుంటున్న రాంచందర్‌రావు



WANTED
★ హన్మకొండ స్వచ్ఛంద సంస్థలో హాస్టల్ నందు వంట చేయుటకు భార్యాభర్తలు కావలెను. ఉచిత వసతి+భోజనం మరియు జీతం కల్పించబడును. సం॥ప్ర॥ 8074465703, 9849038142
AJW-420

WANTED
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్ మరియు సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,000/-, 15,000/-. సం॥ప్ర॥ 9666336163
AJW-243233

WANTED
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు టెలికాలర్స్ మరియు రిసెప్షనిస్ట్, సిస్టమ్ ఆపరేటింగ్ అర్జెంటుంగా కావలెను. జీతం : 8,000/- 10,000/- సం॥ప్ర॥ 9000463426
AJW-243232

WANTED
★ డాక్టర్ నరేష్ ఆర్థరైటిస్ మరియు రుమటిజం సెంటర్ O.Pలో పనిచేయుటకు అనుభవం ఉన్న స్టాఫ్‌నర్స్ (GNM) కావలెను.లష్కర్ బజార్, Govt B.Ed. కాలేజి ఎదురుగా, హన్మకొండ. సం॥ప్ర॥ 9167231111
AJW-243106

WANTED
★ హనుమకొండలో మా సంస్థ యందు పనిచేయుటకు 3 వీలర్ బ్యాచ్ డ్రైవర్ మరియు సప్లయ్ బాయ్ కావలెను. మంచి వేతనం ఇవ్వబడును. సంప్రదించ వలసిన నెంబర్. : 9666717040.
AJM-13814

వెంటనే కావలెను
★ మా సెక్యూరిటీ సంస్థ నందు పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ మరియు సెక్యూరిటి గార్డ్స్ వెంటనే కావలను. జీతం : 10,000 నుండి 15,000 + ESI, EPF. Cont : 8978459111
AJW-542

FLAT FOR SALE
★ హన్మకొండ ఆశోక కాలనీ 120 చ॥గజాల రోడ్ Face కి 36 X 30 South Face ఫ్లాట్లు అమ్మబడును. సంప్రదించండి 7989320200.
AJW-237250

LAND FOR SALE
★ వరంగల్‌కి 12కి.మీ. దూరంలో ముచ్చర్ల గ్రామం చెరువు వెనుకాల 1 ఎకరం వ్యవసాయ పొలం అమ్మబడును. సం॥ప్ర॥ 9849082028, 8341029210
AJW-237412

TO-LET
★ హంటర్ రోడ్ జూపార్క్ గేట్ ఎదురు 60 ఫీట్ల రోడ్‌లో E/F ఇండిపెండేంట్ 2BHK Ground Floor Tap Water బోర్ వాటర్ గలది. హాస్పిటల్స్, ఆఫీస్‌లకు, Employes ఫ్యామిలీస్‌కు 2 కార్ల పార్కింగ్ కలది. ఇల్లు కిరాయి ఇవ్వబడును. సం॥ప్ర॥ 9390104509
AJW-243235

SHOP FOR RENT
★ ఇ.నెం.2-1-315 కేయూ నుండి కాజీపేట, 100 ఫీట్ల మెయిన్ రోడ్, సమ్మయ్య నగర్ బస్టాప్ దగ్గర 24x65 చ॥అ॥ గల షటర్స్ (2) కిరాయికి ఇవ్వబడును. సం॥ప్ర॥ 9849432679
AJW-6639

CHANGE OF NAME
★ I, MADIPELLY SUJATHA (Old Name), H.No: 9-8-66/1, Yellambazar, Warangal, T.G., Have Changed my Name From MADIPELLY SUJATHA TO MADIPELLI SWAPNA (New Name), D/o. YUGENDAR GATTU in all my Records.
AJW-243107

పరిణయం మ్యాట్రిమోని
★ మా వివాహ పరిచయ వేదిక నందు అన్ని కులాల వారికి & రెండవ సంబంధం కూడా చూడబడును. శ్రావణ మాస సందర్భంగా రూ॥1000/- రిజిస్ట్రేషన్ ఫీజుతో వధువుకు వివాహ సంబంధం చూడబడును. 27, 28 హన్మకొండ సుబేదారి, ఫారెస్ట్ ఆఫీస్ ఎదురుగా. 29 నందు నర్సంపేట, 30 నందు హుజూరాబాద్, 31 నందు పరకాల నందు వేదికలు ఏర్పాటు చేయబడుతుంది. సం॥ప్ర॥ 9063322652, 8985771303
AJW-243230

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
8978510273
9985411677
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, దట్ట వ్యతిరేక మోపాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-
గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.



మహబూబాబాద్‌లో బతుకు బండికి భరోసా ఇవ్వాలని ఆందోళన చేస్తున్న ఆటో డ్రైవర్లు (ఫైల్)

వేకువ జామున కోడి కూసిన దగ్గరి నుంచి మొదలుకుని రాత్రి నిద్రపోయేంతవరకు రోడ్లపై ఆటోలు నడిపినా ఆటో డ్రైవర్ల ఆర్థిక కష్టాలు తీరడం లేదు. రేయింబవళ్లు ఆటో నడిపినా ఫైనాన్స్ కిస్తీలు కట్టేందుకు డబ్బులు రాక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఉన్నత చదువులు చదివిన యువకులు సైతం తమ కుటుంబాలను పోషించుకోవడానికి ఆటో వృత్తిని ఎంచుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 7.50 లక్షల మంది ఆటో డ్రైవర్లు ఉండగా.. 30 లక్షల మంది వారిపై ఆధారపడి జీవిస్తున్నారు. ఆగస్టు 1న ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.

ఆటోవాలా.. బతుకు గడిచేదెలా!?

మహబూబాబాద్ టౌన్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): కరోనా మహమ్మారి రాక ముందు వరకు ఆటో డ్రైవర్ల జీవన స్థితి కాస్త మెరుగ్గానే ఉండేది. పొద్దంతా ఆటో నడిపితే నాలుగు పైసలు వస్తే వాటితో కుటుంబాన్ని పోషించుకునే వారు. కరోనా మహమ్మారి ఒక్క సారిగా వారి జీవితాలను కుదిపేసింది. దాదాపు రెండు సంవత్సరాల పాటు లాక్‌డౌన్‌తో ఆటోలు రోడ్డెక్కకపోవడంతో వారు ఆర్థికంగా చితికి పోయారు. కాస్త కోలుకుంటున్న సమయంలో మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందాన తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో ఆటోల్లో ప్రయాణికులు సంఖ్య తగ్గింది. ఈ క్రమంలో ఆటోలు నడవక, ఫైనాన్స్ కిస్తీలు కట్టలేక, కుటుంబ పోషణకు చేసిన అప్పులు తీర్చలేక రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 మంది ఆటో డ్రైవర్లు ఇటు మనోవేదన, అటు గుండెపోటు, మరో పక్క ఆత్మహత్యలతో చనిపోయారు. తాము మహాలక్ష్మి పథకానికి వ్యతిరేకం కాదని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా, ఇచ్చిన హామీల్లో భాగంగా ఆటో డ్రైవరుకు ప్రతీ నెల రూ.12 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీలు, 18 మండలాల పరిధిలో సుమారు 12 వేలకు పైచిలుకు ఆటోలున్నాయి. దాదాపుగా 40 వేల మంది కుటుంబసభ్యుల జీవనోపాధి ఆటోలపై ఆధారపడి ఉంది. అందులో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోనే సుమారు 1500 వరకు ఉన్నారు. మిగతా ఆటోలు మండలాల పరిధిల్లో నడుస్తున్నాయి. ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అనేకమార్లు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. ఆటోలు నడవక ఆర్థికంగా చితికిపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో డ్రైవర్లు విజ్ఞప్తి చేశారు.

మహాలక్ష్మి పథకంతో ప్రయాణికులు కరువు

- రాబడి లేక వెంటాడుతున్న ఆర్థిక ఇబ్బందులు
- ఫైనాన్స్ కిస్తీలు చెల్లించలేక సతమతం
- ఏళ్లు గడుస్తున్నా మెరుగుపడని జీవితాలు
- రూ.1000 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకై ఉద్యమాలు
- ప్రతీ నెల రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్
- రేపు ప్రపంచఆటో డ్రైవర్ల దినోత్సవం

ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



ఆటో డ్రైవర్ల కోసం తెలంగాణ ప్రభుత్వం రూ.1000 కోట్లతో ప్రత్యేకంగా కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాల్పడిన ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి. ఎన్నికల సమయంలో ఇచ్చినహామీ మేరకు ఆటో డ్రైవర్లకు నెలకు రూ.12 వేలు రాష్ట్ర సర్కార్ అందించి ఆర్థికంగా ఆదుకోవాలి. గూడులేని నిరుపేద ఆటో డ్రైవర్లకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి.

- నలమాస సాయి,
తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ (తాడు) జిల్లా అధ్యక్షుడు, మానుకోట

ఆటో కార్మికుల డిమాండ్లు

- కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటు చేసి రూ . 1000 కోట్ల బడ్జెట్ కేటాయించి ఆదుకోవాలి
- మహాలక్ష్మి పథకం అమలు అనంతరం ఆటోలు నడవక అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకున్నఆటో డ్రైవర్లను ప్రభుత్వంఆదుకోవాలి.
- ఆటో డ్రైవరుకు నెలకు రూ.12 వేల రూపాయలు అందించి ఆదుకోవాలి.
- రూ.8 వేలు ఉన్న ఇన్సూరెన్స్ చెల్లింపును రూ. 1000 కి కుదించాలి.
- ఆటో డ్రైవర్లు ఏ కారణం చేతనైనా మరణించినా వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆటో బీమాను ఏర్పాటు చేసి రూ. 5లక్షలు ఇచ్చే విధంగా చట్టం తీసుకురావాలి.
- రైల్వే స్టేషన్, బస్టాండ్, ప్రధాన కూడళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో స్టాండ్‌కు అధికారికంగా స్థలాలు కేటాయించాలి.
- రూ.100 కోట్ల రూపాయల ఆదాయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అందిస్తున్న 50 సంవత్సరాలు పైబడిన ఆటో డ్రైవర్లుకు నెల నెల పెన్షన్ ఇవ్వాలి.
- ఇళ్లులేని నిరుపేద ఆటో డ్రైవర్లకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి.
- రాష్ట్రంలో 7.50 లక్షల మంది ఉన్న ఆటో కార్మిక రంగాన్ని అతిపెద్ద పరిశ్రమగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి.
- ప్రైవేట్ ఫైనాన్స్‌ల దోపిడిని అరికడుతూ, సీజింగ్ వ్యవస్థను రద్దు చేస్తూ ప్రభుత్వమే బ్యాంక్‌ల ద్వారా వడ్డీలేని రుణాలు అందించాలి.

పోలీస్ డ్యూటీ మీట్‌కు సర్వం సిద్ధం



పోలీస్ డ్యూటీ మీట్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీపీ సన్‌ప్రీత్‌సింగ్

- మూడు రోజుల పాటు కొనసాగనున్న డ్యూటీ మీట్
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వెల్లడి

మామునూరు/వరంగల్‌క్రైం, జూలై 30 (ఆంధ్రజ్యోతి): వరంగల్ మామునూరు పీటీసీలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నేటి నుంచి మూడు రోజుల పాటు జరుగనున్న తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్-2025 నిర్వహణకు సర్వం సిద్ధమైందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ బుధవారం వెల్లడించారు. ఈ పోలీస్ డ్యూటీ మీట్‌కు తెలంగాణలోని ఏడు జోన్లతో పాటు సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ కమిషనర్ పోలీసులు, సీఐడీ, ఇంటెలిజెన్స్, యాంటీ నార్కోటిక్ బ్యూరో, సైబర్ సెక్యూరిటీ వింగ్, జీఆర్‌పీ ఐటీ, ఆక్టోపస్, గ్రేహౌండ్స్ విభాగాలకు చెందిన సుమారు వెయ్యి మందికి పైగా పోలీసు అధికారులు, సిబ్బంది 25 విభాగాల్లో పోటీపడనున్నట్లు తెలిపారు. ఈ పోలీస్ డ్యూటీ మీట్‌ను గురువారం ఉదయం 9 గంటలకు టీజీపీఏ డైరెక్టర్ అభిలాష బిష్త, అడిషినల్ డీజీపీ మహేశ్ భగవత్‌లు ప్రారంభిస్తారని చెప్పారు. ఆగస్టు 2న ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథుల చేతుల మీదుగా విజేతలకు పతకాలతో పాటు చాంపియన్‌షిప్ ట్రోఫీలను అందజేస్తామన్నారు. పోలీస్ డ్యూటీ మీట్ విషయంలో ఎలాంటి అనుమానులన్నా తన దృష్టికి తీసుకురావాలని సీపీ కోరారు. ఈ సందర్భంగా పోలీస్ డ్యూటీ మీట్ ఏర్పాట్లను సీపీ సంబంధిత అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పోటీల నిర్వహణకు వచ్చిన అతిథులకు వసతి, భోజన ఏర్పాట్లపై సీపీ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ముస్తాబైన పోలీస్ ట్రైనింగ్ సెంటర్

తెలంగాణ స్టేట్ సెకండ్ పోలీస్ డ్యూటీ మీట్-2025కు వరంగల్‌లోని మామునూర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ముస్తాబైంది. మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు సైంటిఫిక్ ఎయిడ్స్ టూఇన్విస్టిగేషన్ (ఎస్ఏఐ) ఈవెంట్‌లో భాగంగా ఫోరెన్సిక్ సైన్స్ రాత పరీక్ష, మెడికోలీగల్ ఓరల్ టెస్ట్, అబ్రివేషన్ టెస్ట్, యాంటీ సబోటేజ్ చెక్ (యాక్సెస్ కంట్రోల్ అండ్ గ్రౌండ్ సెర్చ్) ఈవెంట్‌లో భాగంగా యాక్సెస్ కంట్రోల్ రాత పరీక్ష, గ్రౌండ్ సెర్చ్ రాత పరీక్ష, గ్రౌండ్ సెర్చ్ ప్రాక్టికల్, డాగ్ స్క్వాడ్ (నార్కోటిక్) ఈవెంట్‌లో భాగంగా ఒబిడియెన్స్ రిఫ్యూజల్ ఫుడ్, గ్రౌండ్ సెర్చ్, వెహికల్ సెర్చ్, బిల్డింగ్ సెర్చ్, లగేజీ సెర్చ్, హ్యూమన్ బాడీ సెర్చ్, కంప్యూటర్ అవేర్‌నెస్ ఈవెంట్‌లో భాగం గా కంప్యూటర్ అవేర్‌నెస్ ఆబ్జెక్టివ్ టెస్ట్, పోలీస్ ఫొటోగ్రఫీ టెస్ట్ నిర్వహించనున్నారు. కాగా, ఈవెంట్స్‌ను విజయవంతం చేయడానికి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో 12కమిటీలను ఏర్పాటు చేశారు. ప్రతీ ఈవెంట్‌కు ఒక అధికారిని ఇన్‌చార్జిగా నియమించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వస్తున్న పోలీసులకు వరంగల్ పోలీసులు మామునూర్‌లోని పీటీసీ అన్నీ వసతులను ఏర్పాటు చేశారు. మొదటి రోజు ఈవెంట్స్‌కు హాజరయ్యే వారంతా ఇప్పటికే మామునూర్‌తో పాటు నగరంలోని వివిధ హోటళ్లకు చేరుకున్నారు.

తప్పుల తడకగా ప్రశ్నాపత్రాలు

- లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్షలో గందరగోళం
- ఆందోళన వ్యక్తం చేస్తున్న అభ్యర్థులు



అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న అభ్యర్థులు

హనుమకొండ, జూలై 30 (ఆంధ్రజ్యోతి): లైసెన్సుడ్ సర్వేయర్స్ (ఎల్ఎస్-2025) పరీక్ష ప్రశ్నాపత్రాల్లో తప్పులు, లోపాలు ఉన్నాయని అభ్యర్థులు పేర్కొంటున్నారు. వీటి వల్ల తాము తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని వాపోతున్నారు. ఈ ప్రశ్నాలను సవరించి పరీక్ష తిరిగి నిర్వహించాలని కోరుతున్నారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో మూడు రోజులు సర్వేయర్ పరీక్షలు జరిగాయి. ఉమ్మడి జిల్లాలో సుమారు 1800 మందికిపైగా అభ్యర్థులు పరీక్షరాశారు. కాగా, పరీక్ష రాసిన అభ్యర్థులు బుధవారం ఆయా జిల్లాల కలెక్టర్లను కలిసి ఈ మేరకు వినతి పత్రాలను సమర్పించారు.

లైసెన్స్‌డ్ సర్వేయర్ పరీక్షలో మొదటిరోజు థియరీ ప్రశ్నాపత్రం ఇంగ్లీష్, తెలుగులో ప్రశ్నలు భిన్నంగా వచ్చాయని, ప్రశ్నాపత్రం తయారీలో తప్పులు జరిగాయని పార్ట్-ఏలోని ప్రశ్నలు, భౌగోళిక గుర్తులు ఇందుకు ఉదాహరణ అని అభ్యర్థులు పేర్కొన్నారు. థియరీ ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలకు సమాధానాలు పూర్తి చేయడానికి ఇచ్చిన మూడు గంటలు గడువు సరిపోలేదని, ఆన్సర్ షీట్ పేజీలు తక్కువగా ఉండడం వల్ల జవాబు పూర్తిగా రాయలే పోయామని వివరించారు. ప్లాటింగ్ ప్రశ్నాపత్రం పార్ట్ (ఏ) టిప్పన్ స్కేలింగ్‌కు మించి ఉందని, ఆఫ్‌సెట్ సైతం అయిదు చైన్లు మించి ఉందని, స్టడీ మెటీరియల్ ప్రకారం ప్రశ్నలు రాకపోవడం, ప్లాటింగ్ పేపర్‌లో థియరీ ప్రశ్నలు రావడం వల్ల తీవ్ర అన్యాయం జరిగిందని వివరించారు. శిక్షణా కేంద్రంలో అధికారుల బృందం, అధ్యాపక బృందం టీఏఎల్ఐఎం మెటీరియల్ ప్రకారం వంద శాతం (థియరీ, ప్లాటింగ్) నేర్పించారని, కానీ ప్రశ్నలు మెటీరియల్ నుంచి ఇవ్వలేదన్నారు. టీఏఎల్ఐఎం గైడెన్స్ స్టడీ మెటీరియల్‌కు విరుద్ధంగా ప్రశ్నాపత్రాలను తయారు చేశారన్నారు. కనుక ప్లాటింగ్ థియరీ పరీక్షలను తిరిగి నిర్వహించాలని, ప్రశ్నాపత్రంలోని లోపాలవల్ల తగ్గే మార్కులను అందరికీ కలపాలని, ప్రశ్నాపత్రాలను టీఏఎల్ఐఎం స్టడీ మెటీరియల్ ఆధారంగా తయారు చేయాలని, పరీక్ష నిడివికి లోబడి ప్రశ్నలు ఉండాలని, ఆన్సర్ షీట్‌లో పేజీల సంఖ్య ఎక్కువగా ఉండాలని, పరీక్షలో (ప్లాటింగ్) ప్రింట్ స్పష్టంగా ఉండాలని కోరారు.

వయోజన విద్యకు ఉల్లాస్

- మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కార్యక్రమం
- నిరక్షరాస్యులను గుర్తించే పనిలో జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ సిబ్బంది
- విద్యాశాఖ, సెర్ప్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ



మొగుళ్లపల్లి, జూలై 30 (ఆంధ్రజ్యోతి): నిరక్షరాస్యులైన వయోజన మహిళలను అక్షరాస్యులుగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేకంగా ఉల్లాస్ అండర్ స్టాండాలెస్ లాంగ్‌సాల్ ఆన్ ఇన్ సొసైటీ పథకాన్ని అమలులోకి తెచ్చింది. దేశంలో ఉన్న ప్రతి మహిళ అక్షరజ్ఞానం కలిగి ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నాయి. ఈ పథకాన్ని విద్యాశాఖ, సెర్ప్ ఉమ్మడి భాగస్వామ్యంతో కొనసాగించనున్నాయి. దశలవారీగా అమలుచేసే ఉల్లాస్ పథకంలో ముందుగా మహిళా సంఘాల్లోని నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా చేయడంతోపాటు రెండోదశ మాధ్యమంలో బడిమానేసిన వారిని గుర్తించి ఓపెన్‌స్కూల్ ద్వారా నేరుగా పదోతరగతితోపాటు వారి ఆసక్తిని బట్టి ఓపెన్ ఇంటర్ వరకు చదివించడమే ప్రభుత్వ లక్ష్యం.

ఉల్లాస్ లక్ష్యం...

సామాజిక అధికారికతలో భాగంగా ఉల్లాస్ కార్యక్రమం ద్వారా చదువురాని అందరికీ చదవడం, రాయడం నేర్పించడమే ఉల్లాస్ పథకం ప్రధాన లక్ష్యం. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యుల్లో కేవలం 50శాతం మందికి మాత్రమే సంతకం చేయడం వస్తుంది. మిగిలిన సగంశాతం మంది మహిళలు వేలిముద్ర వేస్తారన్నది అధికారిక సమాచారం. మహిళలందరికీ రాయడం నేర్పించడమేకాకుండా మధ్యలో బడి మానేసిన వారిని సైతం గుర్తించి నేరుగా ఓపెన్ టెన్త్, ఇంకా ఆసక్తి ఉంటే ఓపెన్ ఇంటర్ చదవిస్తారు. కొందరికి మరింకా ఆసక్తి ఉంటే ఓపెన్ డిగ్రీ కూడా చదివిస్తారు. అవసరమైతే టెక్నికల్ కోర్సు నేర్పించి ఉపాధి అవకాశాలు కల్పించేవిధంగా ఉల్లాస్ కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. మహిళలకు చదవడం, రాయడంతోపాటు ఆర్థిక క్రమశిక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, తదితర అంశాలను సైతం నేర్పిస్తారు.

వలంటీర్లుగా అక్షరాస్యులు

డీఆర్‌డీవో, సెర్ప్ ఆధ్వర్యంలో నిరక్షరాస్యులను గుర్తించే ప్రక్రియ పూర్తికాగానే నిరక్షరాస్యులతో 15నుంచి 20మంది చొప్పున గ్రూపులు ఏర్పాటు చేస్తారు. గ్రామంలో మహిళా సంఘాల్లో అక్షరాస్యులైన వారిని వలంటీర్లుగా ఎంపిక చేసి నిరక్షరాస్యుల గ్రూపులను కేటాయించి వారికి చదువు చెప్పిస్తారు. గ్రూపులో ఉన్న వారందరికీ చదవడం, రాయడం వచ్చేవరకు వీరికి చదువు చెప్పే బాధ్యత వలంటీర్లదే. వారికి ఎలాంటి పారితోషికం, గౌరవవేతనం లేకుండానే కేవలం సేవాభావంతో మాత్రమే వలంటీర్లు బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ పుస్తకాలు అందించడంతోపాటు పథకం విజయవంతం అయ్యేవరకు ఆయా గ్రామాల్లోని ఉపాధ్యాయుల ద్వారా సహకారం అందించనుంది.

తల్లి చదువుతో కుటుంబాల్లో వెలుగులు



తల్లి చదువు ద్వారా ఆ కుటుంబంలో వెలుగులు నిండుతాయి. చదువు విలువ తెలిసి కుటుంబంలో అక్షరాస్యులుంటే కుటుంబాల ద్వారా గ్రామం అన్నిరంగాల్లో అభివృద్ధిపథంలో పయనించేందుకు దోహదపడుతుంది. బడికి వెళ్లే పిల్లల సంఖ్య పెరగడంతో డ్రాప్ అవుట్ తగ్గితే బాల్య వివాహాలపై అవగాహన పెరుగుతుంది. అక్షరాస్యులుగా మారడం ద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై అవగాహన పెరిగి ప్రభుత్వ పథకాలు అర్హులకు అందుతాయి.

- బాలకృష్ణ, డీఆర్‌డీవో పీడీ

నిరక్షరాస్యుల గుర్తింపు

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో నిరక్షరాస్యులను గుర్తించేపనిలో ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కొనసాగే ఉల్లాస్ పథకం ద్వారా నిరక్షరాస్యులను గుర్తించే కార్యక్రమాన్ని సెర్ప్ అధికారులు మండలాల పరిధిలోని గ్రామాల్లో వీవోఏలు, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్‌ల ద్వారా గుర్తిస్తున్నారు. ఈనెల చివరి నాటికి సంఘంలో నిరక్షరాస్యులను, చదువు మధ్యలో మానేసిన వారిని గుర్తించి నివేదిక సమర్పించనున్నారు. సమావేశాలు ఏర్పాటు చేసి పథకానికి సంబంధించిన విధివిధానాలను సెర్ప్ అధికారులు, సిబ్బందికి సమగ్రంగా వివరాలను డీఆర్‌డీవో అధికారులు తెలుపుతారు.



విత్తన శుద్ధితో తెగుళ్ల నివారణ

- నారుమడిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి
- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.అనురాధ

వరంగల్ వ్యవసాయం, జూలై 30 (ఆంధ్రజ్యోతి): వానాకాలం సీజన్ ప్రారంభమైంది. కొద్ది రోజులుగా వానలు లేకపోవడంతో వరిసాగు చేసేందుకు రైతు లు వెనుకంజ వేశారు. జిల్లాలో లక్షా 43వేల ఎకరా ల్లో సాగు కావాల్సిన వరి పంట ఇప్పటికి కేవలం 10వేల ఎకరాలు దాటలేదు. ప్రస్తుతం నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటల్లోకి నీరు వస్తోంది. దీంతో నారు పోసేందుకు రైతు లు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యవసాశాఖ అధికారి కె.అనురాధ రైతులకు పలు సూచనలు చేస్తున్నారు. సరైన విత్తనాల ఎంపిక, తెగుళ్ల నివారణ, నారుమడి యాజమాన్య పద్ధతులు పాటించాలని, ఆగస్టు చివరి వరకు నాట్లు వేసుకోవచ్చని సూచిస్తున్నారు.



విత్తనాల ఎంపిక..

ఆర్ఎన్ఆర్ 15048, ఆర్ఎన్ఆర్.10754, ఆర్ఎస్ఆర్. 28361, ఆర్ఎన్ఆర్ 29325, కెఎన్ఎం.1638, కెఎన్ఎం 118, డబ్ల్యూజిఎల్ 44, భద్రకాళి (డబ్ల్యూజిఎల్ 3962), బీపీటీ. 5204, ఎంటియు 1010, అమన్ గోల్డ్, సూపర్ అమన్, అంకూర్ సోన, చిట్టి పొట్టి విత్తనాలు ఇవి కాక పలు ప్రైవేటు కంపెనీల కు చెందిన విత్తనాలను ఎంపిక చేసుకోవచ్చు. దీం తో పాటు నారుమడిలో మంచి యాజమాన్య పద్ధతులు, సస్య సంరక్షణ చర్యలు చేపట్టాలి.

ఎకరానికి 30 కిలోల విత్తనాలు..

ఎకరానికి 30 నుంచి 40 కిలోల వరి విత్తనాలు అవసరమవుతాయి. 1.5 మీటర్ల వెడల్పుతో ప్లాట్స్‌లా చేసు కుని విత్తనాన్ని వేయాలి. విత్తనం వేసే ముందు కిలో విత్తనానికి 3-4 గ్రాముల కాప్టన్ లేదా థైరంతో విత్త న శుద్ధి చేసుకోవాలి. దుక్కిలోనే హెక్టారుకి టన్ను పశువుల ఎరువు లేదా సేంద్రియ ఎరువును వేసుకోవాలి. మూడు కిలోల భాస్వరం, రెండు కిలోల పోటాష్‌ను కలుపుకుని వేయాలి. ఈ పద్ధతిలో ముఖ్యంగా ఐరన్, పోటాషియం లోపం కనిపిస్తుంది. దీనిని నివారించుకోవడానికి సూక్ష్మపోషకాలను పిచికారి చేసుకోవాలి.

నారుమడి తయారీ..

నారు పోయాల్సిన మడిని 10-12 రోజుల వ్యవధిలో మూడు సార్లు దున్ని చదును చేసుకోవాలి. నీరు పెట్టేందుకు, ఎక్కువైతే తీసేందుకు అనుకూలం గా తయారు చేసుకోవాలి. వడ్లను 24 గంటలు నీళ్లలో నానబెట్టాలి. అనంతరం మరో 24 గంటల పాటు మండె కట్టాలి. చిన్నగా మొలకెత్తగానే వడ్ల గింజలను(స్ప్రాడ్స్) దమ్ముచేసిన మడిలోవెదజల్లాలి.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

కె.అనురాధ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి



నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకుని నారు పోసుకుని సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. వడ్లను ముందే విత్తన శుద్ధి చేసుకుంటే తెగుళ్లను నివారించుకోవచ్చు. నారు మళ్లలో సరైన విధానంగా ప్లాట్స్ తయారు చేసుకుని విత్తనాలను చల్లుకోవాలి.

బొగ్గు, విద్యుత్ కేటాయింపులపై చర్యలు తీసుకోండి..

లోక్‌సభలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి

హనుమకొండ, జూలై 30 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రానికి బొగ్గు, విద్యుత్ కేటాయింపుల విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని లోక్‌సభలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు.

తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన వనరులు, కేటాయింపుల విషయంలో అన్యాయం జరగడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికే పరిశ్రమలు, విద్యుత్ ఉత్పత్తి సంస్థలు ఇంధన కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, దీనికి పరిష్కారంగా సింగరేణి సంస్థకు కొత్త బ్లాకులు తక్షణమే కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరిగేంతవరకు తాను కేంద్రాన్ని వదలనని డాక్టర్ కావ్య అన్నారు. ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థ అయిన ఎస్‌సీసీఎల్‌ను బలోపేతం చేయడం ద్వారానే తెలంగాణ ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించగలమని ఆమె స్పష్టం చేశారు.

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఈ మేరకు లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ఇతర రాష్ట్రాల మాదిరిగానే, తెలంగాణాలోనూ బొగ్గు కేటాయింపుల విధానం పారదర్శకంగా, నిబంధనల ప్రకారమే జరుగుతోందని పేర్కొన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాల అభ్యర్థనలను కేంద్రం పరిగణలోకి తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఎస్‌సీసీఎల్ వంటి సంస్థలు మరింత సమర్థవంతంగా పని చేసేలా నిబంధనలు రూపొందించాలన్న డాక్టర్ కావ్య సూచనలను కేంద్రం పరిగణలోకి తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు.

నిర్మించినా నిష్ప్రయోజనమే..

కంపుకొడుతున్న సామూహిక మరుగుదొడ్లు ● లక్షలు వెచ్చించినా ఫలితం శూన్యం ● నిర్వాహణ లేక నిరుపయోగం

మంగపేట, జూలై 30 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సామూహిక మరుగుదొడ్ల నిర్మాణ పథకం మండలంలోనూ అమలు చేశారు. కానీ, నిర్వహణను మాత్రం మరచిపోయారు. మండలంలోని రాజుపేట, మల్లూరు, మంగపేట, కమలాపురం గ్రామ పంచాయతీల్లో మరుగుదొడ్లు నిర్మించారు. 2022 ఫిబ్రవరిలో మేడారం మహాజాతరకు ముందుగానే ఆగమేఘాలతో అధికారులు మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. నామినేటెడ్ ప్రాతిపదికన కాంట్రాక్టర్లకు పనులు అప్పగించారు. ఒక్కో గ్రామ పంచాయతీకి రూ. 2.25 లక్షల చొప్పున ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద నిధులు మంజూరు కాగా మహాజాతరకు ముందుగానే కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేశారు. మరుగుదొడ్ల నిర్వహణ కోసం గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో సఫాయి కార్మికులను తాత్కాలిక ప్రాతిపదికన షిఫ్టుల వారీగా నియమించారు. జాతర ముగిసిన తర్వాత అటువైపు ఎవరూ కన్నెత్తి చూడలేదు. దీంతో మరుగుదొడ్లు నిర్వహణ లేక అధ్వానంగా మారాయి. వాటిని శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ప్రజలు మరుగుదొడ్లను వాడటం లేదు. మరుగుదొడ్లు, మూత్రశాలలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసినా తాళాలు వేయకుండా విడిచిపెట్టడం వల్ల కొందరు తలుపులను ఊడదీశారు. ఇలా నిర్మించిన కొన్ని రోజులకే మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రత్యేకంగా సఫాయి కార్మికులను నియమించి నిత్యం శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



మంగపేట గంపోనిగూడెం శివారులో అధ్వానంగా మరుగుదొడ్లు

మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలి

- కబ్బాక శ్రావణ్‌కుమార్, తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



లక్షలు వెచ్చించినా ఓ ప్రణాళిక లేకుండా ప్రజలకు ఉపయోగ' ఎడకుండా సామూహిక మరుగుదొడ్లను నిర్మించారు. అవి ప్రజలకు ఉపయోగపడటం లేదు. నిర్మించిన కొద్ది రోజులకే నిరుపయోగంగా మారాయి. వాటిని శుభ్రం చేసే వారే లేరు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి. మరుగుదొడ్లకు మరమ్మతులు చేపట్టి ఉపయోగంలోకి తీసుకరావాలి.

పరిశుభ్రత చర్యలు తీసుకుంటాం

- బి. భద్రు ఎంపీడీవో



సామూహిక మరుగుదొడ్ల వాడకం సరిగా లేదని మా దృష్టికి వచ్చింది. గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా పటిష్ట చర్యలు చేపడతాం. దెబ్బతిన్న మరుగుదొడ్లకు మరమ్మతులు చేపట్టి ఉపయోగంలోకి తెస్తాం.

ముమ్మరంగా పోలీసుల తనిఖీలు

గోవిందరావుపేట, జూలై 30 (ఆంధ్రజ్యోతి): మావోయిస్టు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో పస్రా ఎస్సై కమలాకర్ ఆధ్వర్యంలో పోలీసులు బుధవారం పస్రా సమీపంలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా ఎస్సై కమలాకర్ పస్రా మీదుగా వరంగల్- ఏటూరునాగారం వైపు వచ్చిపోయే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానితుల నుంచి పూర్తి సమాచారాన్ని సేకరించారు. మావోయిస్టులు తమ ఉనికి కోసం అవాంఛనీయ సంఘటనలకు పాల్పడే అవకాశం ఉన్న దృష్ట్యా అటువంటి వాటిని కట్టడి చేయాలనే లక్ష్యంతో తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. గ్రామాల్లో ఎవరూ అపరిచితులకు ఆశ్రయం కల్పించవద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

● వాజేడు (ఆంధ్రజ్యోతి): మావోయిస్టుల అమరవీరుల వారోత్సవాల నేపథ్యంలో ఏజెన్సీలో టెన్షన్ వాతావరణం నెలకొంది. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో పోలీసులు అప్రమత్తం అయ్యారు. వారోత్సవాలపై పోలీసులు డేగకన్ను వేశారు. మావోయిస్టులకు సహకరించే వ్యక్తులు, కొరియర్లపై నిఘా ఉంచారు. రాష్ట్ర సరిహద్దు టేకులగూడెం వద్ద పేరూరు ఎస్సై బుధవారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఛత్తీస్‌గఢ్ నుంచి రాకపోకలు సాగించే వారి వివరాలు సేకరించారు. వాహన తనిఖీలు నిర్వహించి ప్రయాణికుల బ్యాగులు, వస్తువులను పరిశీలించారు.

● ములుగు రూరల్ (ఆంధ్రజ్యోతి): జేడీ మల్లంపల్లి మండల కేంద్రంలో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేశారు. నార్కోటిక్, డాగ్ స్క్వాడ్ టీంతో కలిసి మత్తు పదార్థాల రవాణాపై నిఘా పెట్టారు. అనుమానితులను వివరాలను తెలుసుకున్నారు. ఈ తనిఖీలో ములుగు ఎస్సై వెంకటేశ్వర్‌రావు సిబ్బంది పాల్గొన్నారు.

● కాటారం (ఆంధ్రజ్యోతి): మండలంలోని శంకరంపల్లి జీపీ పరిధిలోని గట్లకుంట గ్రామంలో పోలీసులు బుధవారం రాత్రి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. డీఎస్పీ అమరగాని సూర్యనారాయణ నేతృత్వంలో సోదాలు చేశారు. నెంబర్ ప్లేట్స్ లేని, సరైన పత్రాలు లేని 11 ద్విచక్ర వాహనాలనుసీజ్ చేశారు. గుడుంబా తయారీకి అవసరమయ్యే రెండు మూడు పాత్రలను స్వాధీనం చేసుకున్నారు. యువత సక్రమమార్గంలో పయనించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని డీఎస్పీ అన్నారు. గుడుంబా తయారీ, విక్రయాలు జరిపితే, మద్యం, గంజాయికి అలవాటుపడి అల్లర్లు, గొడవలకు దిగితే వారిపై కేసులు జీవితాంతం ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాటారం సీఐ నాగార్జునరావు, కాటారం ఎస్సై శ్రీనివాస్, మహాముత్తారం ఎస్సై మహేందర్ కుమార్, మహిళా ఎస్సై గీతా రాథోడ్ టీజీఎస్పీ, సివిల్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

● కృష్ణకాలనీ (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి జిల్లా కేంద్రంలో డాగ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టారు. గంజాయి నిర్మూలనలో భాగంగా అంబేద్కర్ సెంటర్‌లోని పాన్‌షాపులు, సుభాష్ కాలనీ వెళ్లే దారిలో ఇతర రాష్ట్రం వ్యక్తి ఏర్పాటు చేసుకున్న చెప్పులషాపులో విస్తృతంగా తనిఖీలు చేశారు. గంజాయి, ఇతరత్రా మత్తు పదార్థాలు ఏమైనా ఉన్నాయోనని పోలీస్‌శాఖకు చెందిన బ్లూమర్ డాగ్ ద్వారా సోదాలు చేశారు. ఎస్పీ కిరణ్‌ఖరే, ఆర్ఐ కిరణ్ ఆదేశా నుసారం ఈ తనిఖీలు చేపట్టినట్టు తెలిసింది. డాగ్ స్క్వాడ్ సిబ్బంది తిరుపతి, కంణాకర్, శ్రీధర్ పాల్గొన్నారు.



గోవిందరావుపేట మండలం పస్రాలో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

నిబంధనలకు తూట్లు

● యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా
● అనుమతి లేకున్నా భారీగా తరలింపు
● ప్రేక్షక పాత్ర పోషిస్తున్న అధికారులు!



వెలిశాల గ్రామం నుంచి అక్రమంగా తరలిపోతున్న ఇసుక

టేకుమట్ల, జూలై 30 (ఆంధ్రజ్యోతి): అక్రమ ఇసుక రవాణా అడ్డుకట్ట వేసేందుకు జిల్లా యంత్రాంగం కొన్ని నిబంధనలు రూపొందించింది. మండలంలో అందుకు విరుద్ధంగా తవ్వకాలు జరుగుతున్నాయి. అక్రమంగా ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

టేకుమట్ల గ్రామ శివారులోని చలివాగు నుంచి మాత్రమే అధికారులు అనుమతితో ఇసుక తీసుకోవాల్సి ఉంది. అందుకు విరుద్ధంగా మండలంలోని సోమనపల్లి, రామక్రిష్టాపూర్(వి), ఏంపేడు, కుందనపల్లి గ్రామాల్లో అక్రమార్కులు అనుమతులు లేకుండా తవ్వకాలు చేపడుతూ ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. అనుమతి ఉన్న చోట ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు మాత్రమే ఇసుక రవాణా చేయాలని నిబంధనలు ఉండగా ఆ తర్వాత కూడా ఈ చీకటి దందా కొనసాగుతోందనే విమర్శలు వస్తున్నాయి. ననంబర్ ప్లేట్ లేని వాహనాల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని తెలుస్తోంది. భూపాలపల్లి జిల్లా పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు, ప్రభుత్వ అబివృద్ధి పనులకు అనుమతితో ఇసుక రవాణా చేయాలని ఆదేశాలు ఉన్నాయి. పలువురు అక్రమార్కులు కరీంనగర్ జిల్లా వావిలాలలోని జమ్మికుంటతోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పరకాల, హనుమకొండ తదితర ప్రాంతాలకు కూడా తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

రాత్రి డంపు... పగలంతా తరలింపు

ఇసుక తవ్వకాలకు అనుమతి లేని రామకిష్టాపూర్ (వి), వెలిశాలతో పాటు పలు గ్రామాల్లో పలువురు రాత్రంతా అక్రమంగా ఇసుకను పలు చోట్ల పెద్ద మొత్తంలో డంపు చేసి పగలు తరలిస్తున్నారని తెలుస్తోంది. అధికారులకు మామూళ్ల ముట్టజెప్పి ఇతర ప్రాంతాలకు రవాణ చేస్తున్నారని సమాచారం. రామకిష్టాపూర్ (వి), వెలిశాల గ్రామాల్లో జరుగుతున్న ఇసుక డంపులు రెవెన్యూ కార్యాలయంలోని ఓ ఉద్యోగి కనుసన్నల్లోనే నడుస్తోందని సమాచారం. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

వాజేడు, జూలై 30 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని అరుణాచలపురంలో బుధవారం వెలుగు రేఖ గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. వెలుగు రేఖ గ్రామీణాభివృద్ధి సంస్థ సీఈవో రజిత మాటా డుతూ ప్రకృతి వ్యవసాయంతో పెట్టుబడి ఖర్చులు తగ్గించి లాభాలు పొందవచ్చన్నారు. క్రిమిసంహారక మందులు వాడకం తగ్గించి ముందు తరాలకు ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ముంజా మహేష్, ఏఈవో జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి నవీన్ అన్నారు. మండలంలోని రాచపల్లి, మల్లారం గ్రామాల్లో వెలుగురేఖ ఎన్జీవో ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సులు జరిగాయి. ఈసందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందులను అధికంగా వాడడం వల్ల భూమి భూసారం కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. ప్రకృతి వ్యవసాయంతో రైతులు తమ పొలాల్లో సహజ పద్ధతిలో తయారైన జీవామృతం, పంచగవ్వ వంటి పదార్థాలతో ఎంటలు పండించుకోవచ్చని అన్నారు. ఈ సదస్సుల్లో వెలుగురేఖ ఎన్జీవో సీఈవో రజిత, ట్రైనర్ సాంబయ్య, ఏఈవో శ్యాంకుమార్, రైతులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయంలో పాము హల్‌చల్

వెంకటాపురం, జూలై 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో పాము హల్‌చల్ చేసిన సంఘటన బుధవారం జరిగింది. అర్చకులు ఆనంద్‌చారి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఉదయం ఆలయంలో పూజలు నిర్వహించేందుకు గర్భగుడి తలుపులు తెరిచే సమయంలో పాము కనిపించిందని అన్నారు. ఈవిషయాన్ని ఆలయానికి వచ్చిన భక్తులకు తెలియజేయగా భక్తుల్లో ఒకరు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో అటవీశాఖ అధికారులు స్నేక్ క్యాచర్ సర్వేశ్వర్‌రావును పిలిపించి పామును పట్టుకున్నారు. పామును సమీపంలోని అటవీప్రాంతంలో వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి దేవయ్య, భక్తులు పాల్గొన్నారు.

అధికారులు అందుబాటులో ఉండాలి

మొగుళ్లపల్లి, జూలై 30 (ఆంధ్రజ్యోతి): మండల స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని భూపాలపల్లి ఆర్డీవో, మండల క్లస్టర్ స్పెషలాఫీసర్ రవి అన్నారు. బుధవారం ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమావేశమై మాట్లాడారు. తహసీల్దార్ జె.సునీత, మండలంలోని వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని దోచుకున్న బీఆర్ఎస్, కాంగ్రెస్

(5వ పేజీ తరువాయి)

ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారని అవి ఏమయ్యాయని ప్రశ్నించారు. తెలంగాణలో రైతులకు సరిపడ యూరియా అందించకుండా కాంగ్రెస్ కృత్రిమ కొరత సృష్టిస్తోందని విమర్శించారు. రిటైర్ అయిన ఉద్యోగులకు సంవత్సరం దాటినా రావాల్సిన బకాయిలు ప్రభుత్వం ఇవ్వడం లేదని, అదే విధంగా ఉద్యోగులకు పీఆర్సీ ఇవ్వడం లేదని పేర్కోన్నారు. ప్రజలను మోసం చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి ఆస్కార్ అవార్డు కాదని, ఏ అవార్డు ఇవ్వాలో అర్థకావడం లేదని ఎద్దేవా చేశారు.

సైనికులను అనుమానిస్తే సహించబోం..

ఆపరేషన్ సింధూర్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదుల స్థావరాలను భారత సైనికులు మట్టుపెడితే కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ దానిని అనుమానిస్తున్నారని రాంచందర్‌రావు ఆరోపించారు. దేశ సరిహద్దుల్లో ప్రజలకు రక్షణగా నిలబడుతున్న భరతమాత సైనికులను అనుమానిస్తే ఊరుకోబోమన్నారు. గతంలో ప్రధాని మోదీ సర్జికల్ స్ట్రైక్ చేస్తే అది జరిగిందా! లేదా? అంటూ కాంగ్రెస్ అనుమానం వ్యక్తం చేయడం సరికాదన్నారు. ఉత్తర తెలంగాణకు ధీటుగా దక్షిణ తెలంగాణలో బీజేపీ బలం పుంజుకుందని, తెలంగాణలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కారేనని స్పష్టం చేశారు. వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ, రైల్వేస్టేషన్‌ల ఆధునీకరించింది బీజేపీ ప్రభుత్వమని రాంచందర్‌రావు చెప్పారు. ప్రధాని మోదీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మానుకోట జిల్లా పరిషత్‌ను బీజేపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

వికలాంగుల పెన్షన్ పెంచాలి : ఎమ్మార్పీఎస్

కాటారం, జూలై 30 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల హామీల మేరకు వికలాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి దుమ్ము వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి కాటారం టౌన్ నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన విధంగా వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్‌ను పెంచాలన్నారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి పట్టణ కమిటీ అధ్యక్షుడిగా గౌని అశోక్, ఉపాధ్యక్షుడిగా మాచర్ల నరేష్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరాముల దేవక్క, కోశాధికారిగా గుగులోత్ సామ్యూల్, కార్యదర్శిగా దక్షిణాది మధూకర్, ప్రచార కార్యదర్శిగా సుంకరి త్రినేష్ ఎన్నికైనట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిరంజీవి, సురేష్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన విస్తరణ!

(5వ పేజీ తరువాయి)

వరకు పాఠకులు వచ్చేవారని ఇక్కడి ప్రజలు చెబుతున్నారు. 2019లో ములుగు జిల్లాగా ఏర్పడ్డాక జిల్లా గ్రంథాలయంగా మారింది. దీంతో పాఠకుల సంఖ్య కాస్త పెరిగింది. రోజూ 30 నుంచి 40 మంది పాఠకులు, వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు యువతీ యువకులు ఇక్కడికి వచ్చేవారు. ప్రస్తుతం అన్ని రకాల సౌకర్యాలు ఉండటంతో పాఠకుల సంఖ్య పెరిగింది. రోజుకు సుమారు వంద మంది వస్తున్నారని గ్రంథాలయ పాలకులు తెలిపారు.

సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

జిల్లా గ్రంథాలయంలో సీనియర్ సిటిజన్లు కూర్చొని చదువుకునేలా చైర్మన్ రవిచందర్ ప్రత్యేక ఏర్పాటు చేశారు. గతంలో ఉన్న గ్రంథాలయంలో విద్యార్థులు, యువత చదువుకునేందుకు ఇరుకు గదులు ఉండేవి. దీంతో నిత్యం న్యూస్ పేపర్లు చదివేందుకు వచ్చే సీనియర్ సిటిజన్లు కూర్చునేందుకు ఖాళీ ఉండేది కాదు. ఈ క్రమంలో వారు తీవ్ర నిరుత్సాహానికి గురై వినిదిరిగి వెళ్లాల్సి వచ్చేది. ఇది గమనించిన సంస్థ చైర్మన్ వారి కోసం ప్రత్యేక షెడ్‌ను ఏర్పాటు చేయించారు. త్వరలోనే అది అందుబాటులోకి రానుంది.

మంచి వాతావరణం ఉందిక్కడ

- మైలగాని మౌనిక, పాఠకురాలు (అబ్బాపూర్)



సంవత్సర కాలంగా డీఎస్సీ కోసం ప్రిపేర్ అవుతున్నాను. నేను ఇక్కడికి వచ్చిన కొత్తలో కనీసం మూత్రశాలలు ఉండేవి కాదు. బస్టాండ్‌కు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు అలాంటి సమస్యలేమీ లేవు. గతంలో చుట్టూ ప్రహరీ, గేటు లేకపోవడంతో భయంభయంగా చదవాల్సి వచ్చేది. ఇప్పుడు స్వేచ్ఛయుతమైన వాతావరణంలో చదువుకంటున్నాం.

కావాల్సి పుస్తకాలు ఉన్నాయి..

- జన్ను శ్రీలత, పాఠకురాలు (మదనపల్లి)



నేను గ్రంథాలయానికి వచ్చిన కొత్తలో అనేక సమస్యలు ఉండేవి. సీటింగ్ కూడా సరిగా ఉండేది కాదు. చుట్టూ చికెన్, మటన్ కొట్లు ఉండటంతో దుర్వాతసన వచ్చేది. ఇరుకు గదుల్లో చదువుకోవాల్సిన పరిస్థితి ఉండేది. ఈ సమస్యలు పరిష్కారమయ్యాయి. అలాగే ఇక్కడ మనకు కావాల్సిన అన్ని పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఏదైనా పుస్తకం కావాలని అడిగితే రెండు రోజుల్లో తెప్పించి ఇస్తున్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

కృష్ణకాలనీ, జూలై 30 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలని గోదావరిఖని సింగరేణి ఏరియా ఆస్పత్రికి చెందిన హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మ అన్నారు. భూపాలపల్లిలోని సింగరేణి పాఠశాలను ఆమె బుధవారం సందర్శించారు. విద్యార్థులకు కనీసం 8 గంటల నుంచి 9 గంటల వరకు నిద్ర సమయాన్ని కేటాయించుకోవాలన్నారు ఆమె వెంట పాఠశాల కరస్పాండెంట్ కావూరి మారుతి, ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి ఉన్నారు.

లైబ్రరీని తనిఖీ చేసిన జిల్లా చైర్మన్

కాటారం, జూలై 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కాటారం లైబ్రరీని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు బుధవారం తనిఖీ చేశారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు, నిత్యం వస్తున్న పత్రికలు, ఆర్టికల్స్‌ను పరిశీలించారు. గ్రంథాలయం సక్రమంగా తెరవడం లేదని పలువురు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పించాలి

కలెక్టర్ దివాకర



నర్సరీని పరిశీలిస్తున్న కలెక్టర్ దివాకర

వెంకటాపూర్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ టి.ఎస్.దివాకర సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలోని జవహర్‌నగర్ సమీపంలో గల కేఎన్ బయోసైన్స్ ఆయిల్‌పామ్ నర్సరీని కలెక్టర్ బుధవారం సందర్శించారు. నర్సరీ విస్తీర్ణం, ఎన్ని మొక్కలు పెంచారు, ఎన్ని నాటుకోవడానికి సిద్ధంగా ఉన్నాయనే తదితర విషయాలను ఉద్యాన అధికారి సంజీవరావును అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పంట సాగుతో అధిక లాభాలు పొందొచ్చునని, పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించి ఎక్కువ ఎకరాల్లో మొక్కలు నాటించాలన్నారు. నర్సరీ నిబంధనల మేరకు నాణ్యమైన మొక్కలను రైతులకు సకాలంలో అందించాలని నర్సరీ నిర్వాహకులు, కంపెనీకి సూచించారు. అన్ని రికార్డులు సిద్ధంగా ఉంచాలని ఇన్‌చార్జికి సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సరీ ఇన్‌చార్జి, ఉద్యాన అధికారి జె.శ్రీకాంత్, నర్సరీ నిర్వాహకుడు కరుణాకర్, ములుగు, వెంకటాపూర్ ఆయిల్‌పామ్ కంపెనీ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ నవీన్‌నాయక్, జైన్‌డ్రిప్ కంపెనీ ప్రతినిధి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సకాలంలో బస్సు సౌకర్యం కల్పించాలి : ఎస్ఎఫ్ఐ

ఏటూరునాగారం, జూలై 30 (ఆంధ్రజ్యోతి): కళాశాల విద్యార్థులకు సకాలంలో బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జాగటి రవితేజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ డిగ్రీ, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు తుపాకులగూడెం నుంచి ఏటూరునాగారం మండల కేంద్రం వరకు సమయానికి బస్సు రావడంలేదని అన్నారు. మారుమూల ప్రాంతాలైన మంగపేట, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాల నుంచి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు ఏటూరునాగారం వచ్చి చదువుకోవడానికి ఇబ్బందులు పడు తున్నారని తెలిపారు. తరగతులకు సకాలంలో చేరుకోలేకపోవడం, కొన్ని సందర్భాల్లో ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం కూడా తినలేని పరిస్థితి నెలకొందని, విద్యార్థులు మానసికంగా అనారోగ్యానికి గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ మండల నాయకులు రాకేష్, స్వామి, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఏటూరునాగారం, జూలై 30 (ఆంధ్రజ్యోతి): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరద నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ జగదీశ్వర్ అన్నారు. మండలంలోని కొండాయి, దొడ్ల గ్రామాలను రెవెన్యూ సిబ్బందితో కలిసి ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జంపన్నవాగు ప్రవాహ ప్రాంతాలు ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువ ఆస్కారం ఉందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణమే ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని, బోట్లును ఏర్పాటు చేశామని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. ఆయన వెంట ఆర్ఐ కిరణ్, రెవెన్యూ సిబ్బందితో పాటు కొండాయి మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

జాతీయ బాక్సింగ్ పోటీలకు ఎంపిక



రాజేష్

ములుగు రూరల్, జూలై 30(ఆంధ్రజ్యోతి): మల్లంపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న జి.రాజేష్ జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ మేరకు ప్రిన్సిపాల్ జి.అంజయ్య తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ఆగస్టు 7 నుంచి 13 వరకు జరిగే జాతీయ స్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలు పేర్కొన్నారు. రాజేష్‌ను పీడీ ఆర్.శ్రీధర్, పీఈటీ బి.ప్రశాంత్, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ పి.ప్రసన్న, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎం.డి.రహీం పాషా అభినందించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

ములుగు టౌన్, జూలై 30(ఆంధ్రజ్యోతి): ములుగులోని ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ బుధవారం భూమి పూజ చేశారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మండల అధ్యక్షుడు చాంద్ పాషా, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గుంటోజు పావని, నాయకులు ఎల్లావుల అశోక్, బోడ సతీష్, జక్కుల రేవంత్, ఓదేలు, యాసం రవి, కోయిల రాంబాబు, సృజన్, అనిల్‌తదితరులు పాల్గొన్నారు.

మినీ గురుకులాన్ని తనిఖీ చేసిన డీపీవో

వాజేడ, జూలై 30(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జంగాలపల్లిలో ఉన్న మినీ గురుకులాన్ని జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ తనిఖీ చేశారు. వసతి గృహంలోని పరిసరాలను, వంటగదిని పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని, వర్షాకాలంలో పారిశుధ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.. ఆయన వెంట ఎంపీడీవో శ్రీకాంత్ నాయుడు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

వాజేడు, జూలై 30(ఆంధ్రజ్యోతి): విద్యుత్ సరఫరాకు గురువారం అంతరాయం ఉంటుందని సంబంధిత శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వాజేడు, ధర్మవరం సబ్‌స్టేషన్‌ల్లో అదనపు లోడు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

కన్నాయిగూడెం మండలంలో నేడు, రేపు

కన్నాయిగూడెం (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏటూరు, కన్నాయిగూడెం సబ్‌స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాలకు గురు, శుక్రవారాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ జె.స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఏటూరునాగారం నుంచి కన్నాయిగూడెం మండలానికి వచ్చే 33కేవీ లైనులో మరమ్మతులు, ఇన్సూలేటర్లు మార్చుతున్న నేపథ్యంలో ఈ రెండు రోజులు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

పవర్ లిఫ్టర్ వంశీకి ఎస్సై ఆర్థిక సాయం

వాజేడు, జూలై 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన అంతర్జాతీయ పవర్ లిఫ్టర్ వంశీ నార్త్ అమెరికాలో జరిగే పవర్‌లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన విషయం విదితమే. ఆర్థిక స్థోమత కారణంగా అతడు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న పేరూరు ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ బుధవారం రూ. 5వేల నగదును అందించారు. పోటీల్లో గెలిచి వాజేడుకు మంచి పేరు తీసుకురావాలని కాంక్షించారు. అదే విధంగా చెరుకూరుకు చెందిన పురుగుమందుల వ్యాపారి కొత్తగట్టు సంతోష్ రూ. 3వేలు ఆర్థిక సాయాన్ని అందించారు.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...

దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !

పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.

సంప్రదించగలరు : జయశంకర్

Jayashankar Aco - 9985426984,
Bhupalpally SR - 8008795764
Mulugu SR - 9849245045, Eturunagaram
SR - 7673960447 ACM - 9985411664